ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 21.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా ఈరోజు మథుర జిల్లాలోని దంగటి ఆలయంలో పూజలు చేస్తారు.

2. అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా అడవులను, వాటిపై ఆధారపడిన జీవరాశిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

3. ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా రాష్ట్రపతి,ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

4. ఓర్లియన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ లో భాగంగా ఈరోజు ఫ్రాన్స్ లో జరిగే మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో భారత క్రీడాకారిణి తన్వి శర్మ, జపాన్‌కు చెందిన నొజోమి ఒకుహారాతో తలపడనుంది.

------------------------

**PREZ-MATHURA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈరోజు మథుర జిల్లాలోని గోవర్ధన్ లో దంగటి ఆలయంలో పూజలు నిర్వహిస్తారు. అలాగే సంప్రదాయ గోవర్ధన్ పరిక్రమ్ కూడా రాష్ట్రపతి చేపడతారని మా విలేఖరి తెలియజేస్తున్నారు. శ్రీకృష్ణునితో అనుబంధం కలిగిన గోవర్ధన పర్వతానికి ఎంతో మతపరమైన ప్రాముఖ్యత ఉంది. గోవర్ధన

పర్వతం మొత్తం 21 కిలోమీటర్ల విస్తరణలో ఉంది.. ఈ గోవర్ధనగిరి ప్రదక్షణ సమయంలో దంగటి ఆలయం, రాధా కుండ్, కుసుమ్ సరోవర్, జతిపుర ఆలయాలు దర్శనమిస్తాయి. కాగా అంతకుముందు మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గురువారం రోజు అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయని సందర్శించి పూజలు చేశారు.

**NSD**

**--------------------**

**VP-MAHA VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుంచి రెండు రోజుల పాటు మహారాష్ట్రలో పర్యటిస్తారు. తమ పర్యటనలో మొదటి రోజు ఉప రాష్ట్రపతి ఈరోజు నాగ్ పూర్ లోని మహర్షి వ్యాస్ ఆడిటోరియంలో జరిగే 29వ జాతీయ యువజనుల పార్లమెంట్ సమావేశ ప్రారంభోత్సవానికి హాజరవుతారు. అనంతరం రతన్ టాటా మహారాష్ట్ర స్టేట్ స్కిల్స్ యూనివర్సిటీ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. ముంబైలో జరిగే 64వ జైన్ దీక్ష వేడుకల్లో ఉప రాష్ట్రపతి పాల్గొంటారు. రెండవ రోజు పర్యటనలో ఉప రాష్ట్రపతి పూణెలోని నిసర్గోపాచార్ ఆశ్రమం వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు.

**NSD**

**--------------------**

**BHUPENDER - INTERNATIONAL FORESTS DAY**

ఈరోజు **అంతర్జాతీయ అటవీ దినోత్సవం** జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా . అడవులను, వాటిపై ఆధారపడిన జీవరాశిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అడవులు కేవలం మానవ అవసరాల కోసం వినియోగించుకునే వనరులు మాత్రమే కాదని, వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని సోషల్ మీడియా వేదికగా మంత్రి పేర్కొన్నారు.

## S/B - BHUPENDER

అడవుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు 2012లో ఐక్యరాజ్యసమితి మార్చి 21 తేదీని అంతర్జాతీయ అటవీ దినోత్సవంగా ప్రకటించింది. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల ద్వారా అడవుల పట్ల బాధ్యతను చాటుకుంటారు.

కాగా 'అడవులు - ఆర్థిక వ్యవస్థలు' ఆర్థిక పురోభివృద్ధిలో అడవులు పోషిస్తున్న కీలక పాత్ర అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

**NSD**

--------------------

## PREZ VP-SARHUL

'సర్హుల్' పండుగ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ దేశప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చెట్లపై కొత్త పూలు వికసించే వసంత ఆగమన వేళ జరుపుకునే ఈ పండుగ, సరికొత్త శక్తితో కూడిన నూతన ఆరంభాలకు చిహ్నమని రాష్ట్రపతి ముర్ము సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. గిరిజన సమాజం సామూహిక చైతన్యాన్ని, ప్రకృతితో వారికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని రాష్ట్రపతి అన్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తూనే, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని రాష్ట్రపతి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పండుగ ప్రతి ఇంట్లో శాంతి, శ్రేయస్సును నింపాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆకాంక్షించారు.

**NSD**

--------------------

## PREZ-VP-PM EID

ఈరోజు దేశవ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ పండుగను జరుపుకుంటున్నారు. ఈ పండుగ రంజాన్ ఉపవాస మాసం ముగింపును సూచిస్తుంది. ఈ సందర్భంగా ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఈద్గాలు  మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఢిల్లీలో, జామా మసీదు, ఫతేపురి మసీదుషాహీ ఈద్గాలలో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు జరుగుతాయి.

ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ఆత్మనిగ్రహం, దాతృత్వం నిరుపేదల పట్ల కరుణ అనే సందేశాన్ని ఇస్తుందని రాష్ట్రపతి తమ సందేశంలో పేర్కొన్నారు. ప్రేమ, సోదరభావం, శాంతి పరస్పర సామరస్యం సందేశాన్ని కూడా తెలియజేస్తుందని రాష్ట్రపతి అన్నారు.

ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో నమ్మకాన్ని, కరుణ, సామరస్యం విలువలను ప్రేరేపించాలని, ఆనందం, ఉత్సాహాన్ని తీసుకురావాలని ఉప రాష్ట్రపతి ఆకాంక్షించారు.

ఈ పండుగ సోదరభావాన్ని ఉధారతను పెంపొందిస్తుందని, ఈ శుభపరిణామం అందరికీ సంతోషం, శాంతి శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**--------------------**

**J&K-EID UL FITR**

పవిత్ర రంజాన్ మాసం ముగింపును పురస్కరించుకుని జమ్ము కశ్మీర్ వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ఈరోజు ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సహాలతో జరుపుకుంటున్నారు. నిన్న సాయంత్రం నెలవంక కనిపించడంతో రంజాన్ ఉపవాస దీక్షలు అధికారికంగా ముగిశాయి. జమ్మూ ప్రాంతంలోని మసీదులు, ఈద్గాలలో వేలాది మంది భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సమాజంలోని నిరుపేదలకు సహాయం చేయాలని ఈద్ నిజమైన స్ఫూర్తిని అందరికీ తెలియజేయాలని మత పెద్దలు భక్తులను కోరారు.

ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ద్వారా త్యాగం, మానవత్వం, సేవ చేసే గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

**NSD**

**--------------------**

**FERTILIZERS-IMPORT**

దేశ వ్యాప్తంగా ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దేశీయ ఉత్పత్తి, పెరుగుతున్న డిమాండ్ మధ్య అంతరాన్ని తగ్గించేందుకు దిగుమతులను ప్రభుత్వం గణనీయంగా పెంచింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ దిగుమతులు గణనీయంగా పెరిగాయని కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. యూరియా దిగుమతులు 48.70 లక్షల టన్నుల నుండి 89.30 లక్షల టన్నులకు పెరిగాయని డై ఆమ్మోనియం ఫాస్పేట్ దిగుమతులు 43.09 లక్షల టన్నుల నుండి 60.16 లక్షల టన్నులకు పెరిగాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎరువుల అవసరాలను వ్యవసాయం, రైతు సంక్షేమ విభాగం రాష్ట్రాలతో సంప్రదించి అంచనా వేస్తుందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఈ అంచనాలో పంట సాగు విస్తీర్ణం, నీటి పారుదల భూసారం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.

**NSD**

---------------------

**EDUCATION-DEEP TECH SUMMIT**

డీప్-టెక్ ఆవిష్కరణలలో భారతదేశాన్ని ప్రపంచ శక్తి కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో విద్యా మంత్రిత్వ శాఖ ఈ రోజు నుండి ముంబైలో 'భారత్ ఇన్నోవేట్స్ డీప్-టెక్ ప్రీ-సమ్మిట్'ను నిర్వహిస్తోంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఒక ప్రత్యేక సమావేశంలో ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా మూడు వేలకు పైగా దరఖాస్తులు అందగా , ఎంపిక చేసిన సుమారు 137 ఆశాజనకమైన డీప్-టెక్ స్టార్టప్‌లు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొంటాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. అడ్వాన్స్ డ్ కంప్యూటింగ్, అంతరిక్షం, రక్షణ తదితర 13 కీలక సాంకేతిక రంగాలలోని ఆవిష్కరణలను ఈ సదస్సు ప్రదర్శిస్తుందని కూడా మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కార్యక్రమానికి ప్రధాన శాస్త్రీయ సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్, సీనియర్ ప్రభుత్వ అధికారులు, విద్యావేత్తలు , పారిశ్రామికవేత్తలు కూడా హాజరవుతారు.

**NSD**

---------------------

**REV. CONGRESS LIST-ASSAM**

అస్సాం శాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఏడుగురు అభ్యర్థులతో కూడిన మరో జాబితాను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. జలుగ్ బారీ స్థానం నుండి బిడిషా న్యోగ్, బిష్వానాథ్ శాసన సభ స్థానం నుండి జయంత్ బోరా పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కేంద్ర ఎన్నికల కమిటీ పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆమోదించింది. కాగా అస్సాంలోని 126 శాసన సభ స్థానాలకు వచ్చే నెల 9వ తేదీన పోలింగ్ జరుగగా, ఓట్లను మే 4వ తేదీన లెక్కిస్తారు.

**NSD**

**--------------------**

**DPIIT-MEETING**

పరిశ్రమల ప్రోత్సాహక అంతర్గత వాణిజ్య విభాగం, మౌలిక సదుపాల ప్రాజెక్టులను సమీక్షించేందుకు నిన్న న్యూఢిల్లీలో నెట్వర్క్ ప్లానింగ్ గ్రూప్ 110 సమావేశాన్ని నిర్వహించింది. ప్రధాన మంత్రి గతి శక్తి జాతీయ మాస్టర్ ప్లాన్ అనుగుణంగా మల్టీ మోడల్ అనుసంధానాన్ని లాజిస్టిక్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే అంశంపై ఈ సమావేశం దృష్టి సారించింది.

**NSD**

**--------------------**

**BADMINTON**

ఫ్రాన్స్ లోని పాలైస్ డెస్ స్పోర్ట్స్‌లో ఈ సాయంత్రం జరిగే ఓర్లియన్స్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్ సెమీఫైనల్స్‌లో భారత క్రీడాకారిణి తన్వి శర్మ, జపాన్‌కు చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ నొజోమి ఒకుహారాతో తలపడనుంది. నిన్న జరిగిన క్వార్టర్‌ఫైనల్ లో తన్వి, జపాన్‌కు చెందిన ఆరో సీడ్ నట్సుకి నిడైరాను 21-14, 21-14 తేడాతో ఓడించింది. మరో సెమీఫైనల్ లో భారత క్రీడాకారిణి ఇషారాణి బారువా ఈ రాత్రి థాయ్‌లాండ్‌కు చెందిన పిచామోన్ ఒపట్నిపుత్‌తో తలపడనుంది.

**NSD**

**--------------------**

**INDIA BHUTAN-MOU**

భారత్, భూటాన్ దేశాల మధ్య తపాలా రంగంలో సహకారం కోసం ఒక ముఖ్యమైన అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. ఇండియా పోస్ట్, భూటాన్ పోస్ట్ మధ్య పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశ్యం. ఈ ఒప్పందం తపాలా కార్యకలాపాలు, సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, శిక్షణ, లాజిస్టిక్స్ అనుసంధానం, ఫిలాటెలీ వంటి అంశాల్లో ఇరు దేశాల సహకారాన్ని ప్రోత్సహిస్తుంది.

**NSD**

**--------------------**

**IMD WEATHER**

ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈ రోజు  ఉరుములు మెరుపులతో కూడిన  వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. ఈరోజు బీహార్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణ విదర్భలలో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని IMD తెలిపింది.

**NSD**

**--------------------**

**SWATI** **MP-I**
**21.03.2026**

**PREZ-VP-PM EID**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended greetings to the people on the occasion of Eid-ul-Fitr today.

In her message, the President said, the festival gives the message of self-control, charity and compassion for the underprivileged. It also conveys the message of love, brotherhood, peace, and mutual harmony. She said, the festival of Eid reminds us that we should strive for the well-being of all individuals. President Murmu added that on the occasion, let us resolve to help those in need, promote unity and harmony in society and contribute to the nation's progress.

Vice President C P Radhakrishnan wished that the auspicious occasion inspire hope, harmony, and compassion, and usher in joy and success for all.

In his message, Prime Minister Modi said, may the festival strengthen brotherhood and kindness all around. Mr Modi also wished everyone happiness, good health and prosperity on this joyous occasion. <><><>

**SAUMYA/0853 HRS**

**SWATI MP-I**
**21.03.2026**

**FERTILIZERS-IMPORT**

The government has ensured the adequate and timely availability of fertilizers across the country by increasing imports to bridge the gap between domestic production and rising demand. The Ministry of Chemicals and Fertilizers has informed that there has been a significant increase in imports during the current financial year compared to the same period last year. Urea imports rose sharply to 89.30 lakh tonnes from 48.70 lakh tonnes, while imports of Di-Ammonium Phosphate increased to 60.16 lakh tonnes from 43.09 lakh tonnes. It added that the gap between demand and indigenous production of fertilizers is met through imports well in advance to ensure adequate and timely availability of fertilizers in the country. The Ministry said that fertilizer requirements are assessed by the Department of Agriculture and Farmers Welfare in consultation with states. The assessment takes into account factors such as gross cropped area, irrigation coverage, past consumption trends, and crop-wise nutrient requirements based on soil health. <><><>

**SAUMYA/0749**

**SWATI::DIVYA MP-I**
**21.03.2026**

**VP-MAHA VISIT**

Vice President C P Radhakrishnan will be on a two day visit to Maharashtra beginning today. On the first day of his visit today, the Vice President will attend the inaugural ceremony of the 29th National Session

of the Indian Youth Parliament at Maharishi Vyas Auditorium in Nagpur. Later in the day, he will attend the first convocation ceremony of Ratan Tata Maharashtra State Skills University and the 64th Jain Diksha Ceremony celebration in Mumbai. On the second day of his visit, Mr Radhakrishnan will attend the Foundation Day programme of Nisargopachar Ashram in Pune. <><><>

**SAUMYA/VISHNU/0704 HRS**

**SWATI DP-I 21.03.2026**

**PREZ VP-SARHUL**

President Droupadi Murmu and Vice President C P Radhakrishnan today extended greetings to the countrymen on the occasion of Sarhul festival. In a social media post, President Murmu said, the festival, celebrated on the occasion of the arrival of new flowers on the trees of the year, is a symbol of new beginnings with fresh energy. She added that the festival also underscores the collective consciousness of the tribal community and their deep bond with nature. The President also urged the citizens to resolve to move forward on the path of development while conserving the natural resources. Vice President C P Radhakrishnan wished that the festival brings peace and prosperity to every home. <><><>

**SAMARTH/0946 HRS**

**SWATI::DIVYA MP-I 21.03.2026**

**J&K-EID UL FITR**

In Jammu and Kashmir, Eid-ul-Fitr, marking the end of the holy month of Ramadan, is being celebrated today with religious fervour and joy. The Shawal moon was sighted last evening, officially ending Ramadan. Masjids and Eidgahs across the Jammu region are welcoming thousands of worshippers for special Eid prayers. Religious scholars encouraged devotees to extend help to the needy and spread the true spirit of Eid throughout the community. Lieutenant Governor Manoj Sinha extended greetings to the people, urging them to embrace the spirit of sacrifice,

sharing, and service to humanity. He wished peace, prosperity, and happiness for all.

Chief Minister Omar Abdullah also conveyed warm greetings to the people of Jammu and Kashmir and to those celebrating worldwide. He highlighted the spiritual and social significance of Eid, emphasizing compassion, generosity, unity, and communal harmony nurtured during Ramadan. The Chief Minister prayed for lasting peace, development, and prosperity across the region, wishing joy and positivity for every household.

<><><>

**N. GULSHAN RAINA/JAMMU/MAIL/0700 HRS.**

**SWATI** **MP-I**

**21.03.2026**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange alert for thunderstorms accompanied by hailstorms over Odisha, West Bengal, and Sikkim today. The Met Department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds at isolated places over Andhra Pradesh, Chhattisgarh, Marathwada, Karnataka, Telangana, Arunachal Pradesh, East Madhya Pradesh, Vidarbha, Tamil Nadu, and Puducherry till tomorrow.

The IMD said that heavy to very heavy rainfall is very likely over Sub-Himalayan West Bengal and Sikkim today. Meanwhile, hot and humid weather conditions are expected over Kerala and Mahe till tomorrow.

**<><>SAUMYA/0726 HRS**

**SHUKLA::HC** **DP-I**

**21.03.2026**

**MANIPUR - EID-UL-FITR**

Manipur joins in celebrating Eid-Ul-Fitr festival today with prayers and public gatherings. Marking the end of the month-long fasting period of Ramzan, the biggest festival of the Muslim community, Muslims across the state gathered early in the morning to offer special Eid prayers. Prayers and special religious congregations were witnessed in Eidgah and mosques. Embracing the spirit of unity and communal harmony, offering gifts and Eid greetings, grand feasts mark the celebration.

The Governor of Manipur Ajay Kumar Bhalla, Chief Minister Yumnam

Khemchand Singh, Speaker of Manipur Legislative Assembly, ministers, MLAs, leaders of civil society organisation and others extend warm wishes to the people of Manipur, especially the Muslim community on this auspicious occasion with a call for peace and communal harmony. <><>

**JJ Thokchom, Imphal, MAIL, 1102**

**SWATI** **MP-I**
**21.03.2026**

**DPIIT-MEETING**

The Department for Promotion of Industry and Internal Trade convened the 110th meeting of the Network Planning Group in New Delhi to evaluate infrastructure projects. The meeting focused on enhancing multimodal connectivity and logistics efficiency in alignment with the PM GatiShakti National Master Plan. It evaluated two Rail, Metro and Highway projects each for their conformity to the PM GatiShakti principles of integrated multimodal infrastructure, providing last-mile connectivity to economic and social nodes. Ministry of Commerce and Industry said, these initiatives are expected to boost logistics efficiency, reduce travel times, and deliver significant socio-economic benefits to the catchment areas of the project. <><><>

**PRIYA/0453 HRS**

**SHUKLA** **DP-I**
**21.03.2026**

**BHUPENDER - INTERNATIONAL FORESTS DAY**

On the occasion of International Day of Forests today, Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav urged the citizens to pledge to protect the forests, protecting the life that forests sustain. In a social media post the Minister said that a forest is not a mere resource to be exploited but it is life itself to be protected and preserved.

The United Nations General Assembly proclaimed 21 March as the International Day of Forests (IDF) in 2012. The Day celebrates and raises awareness of the importance of all types of forests. On this day, countries

are encouraged to undertake local, national and international efforts to organize activities involving forests and trees, such as tree planting campaigns. The theme of IDF 2026 is Forests and Economies, celebrating the essential roles of forests in driving economic prosperity.

**PRIYA/SAMARTH/1124**

**SWATI MP-I**
**21.03.2026**
**INDIA BHUTAN-MOU**

India and Bhutan have signed a Memorandum of Understanding (MoU) on Postal Cooperation, providing a structured framework for collaboration between India Post and Bhutan Post. The MoU aims to promote cooperation in areas such as postal operations, technology development, capacity building, logistics connectivity, philately, and knowledge exchange. The agreement was signed between the Ministry of Communications and Bhutan's Infrastructure and Transport Ministry during the ongoing Bhutan visit of the secretary of the Department of Posts . Both nations also agreed to deepen collaboration in the technology domain, including sharing experience and best practices related to India Post's evolving technology ecosystem.<><><>

**PRIYA/0634 HRS**

**SHUKLA DP-I**
**21.03.2026**
**REV. CONGRESS LIST-ASSAM**

The Congress has released another list of seven candidates for the upcoming Assembly Elections in Assam. The Party has fielded Bidisha Neog from Jalukbari seat, Jayanta Borah will contest from Biswanath Assembly seat while Raul Roy will be the party candidate from Hailakandi Assembly constituency. The names of the candidates were finalised by the Central Election Committee of Congress. The party has also left 11 seats for its ally **Raijor** Dal in the State. Polling for the 126 Member Assam Assembly will be held on 9th of April while counting of votes will take place on 4th of May.

**ANAND/1135**